TIMES OF VARTHA (13-04-2025)MADK_times of varha main (13-2).qxd 4/13/2025 6:46 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 13 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 255 పేజీలు 09 వెల : 6/-


## నయీం కేసులో
# ఈడీ దూకుడు..

- గ్యాంగ్ స్టార్ నయీమ్ అక్రమ ఆస్తుల కేసులో ఈడి కీలక నిర్ణయం
- నయీం కుటుంబ సభ్యులకు, అనుచరులకు నాన్ బెయిలబుల్ వారెంట్ల జారీకి ఈడి సమాయత్తం
- నయీం బలవంతపు 35 అక్రమ ఆస్తులపై 2022లో ఈడి, ఐటి, ఇసిఐఆర్ క్రిమినల్ కేసులపై ఈడి కోర్టులో నమోదు
- భువనగిరి క్రిస్టియన్ గాస్పల్ మిషనరీ చర్చ్ కార్యదర్శి ప్రభాకర్ ఫిర్యాదుతో ఈడిలో కదలిక
- అప్పటి ప్రభుత్వం వేసిన సిట్ నమోదు చేసింది 250 కేసులు, అనేక నేరాలకు పాల్పడినట్లు అప్పట్లో నిర్ధారణ



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన నయీమొద్దీన్ అలియాస్ భువనగిరి నయీం సహజ సిద్ధంగా భయస్తుడు, విద్యార్థి దశలో ఎన్ఎస్‌యుఐలో పనిచేసేవాడు, అప్పట్లో రాడికల్స్ భావాలు కలిగి ఉండటంతో పీపుల్స్ వార్ దళ సభ్యుడిగా చేరాడు. అప్పట్లో యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో బాంబులు వేసి జైలుకు పోయాడు. చంచల్ గుడ జైల్లో ఉన్నప్పుడు పోలీసులకు కోవర్ట్ గా మారి నక్సలైట్ లను దళ నాయకులను, పౌర హక్కుల నాయకుల అతని అనుచరులతో చేయిస్తూ పోలీస్ ఉన్నత అధికారులతో మంచి సంబంధాలను ఏర్పాటు చేసుకుని అంచలంచెలుగా తన నేర సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటూ కరడు కట్టిన గ్యాంగ్ స్టార్ గా మారాడు. అతను చేసే, చేయించి నేరాల విధానం వేరుగా ఉండేది. అనుచరగణానికి డబ్బు బెదిజల్లుతూ, యువకులను చేస్తూ తన నేర సామ్రాజ్యాన్ని తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు విస్తరింప చేసుకున్నాడు. తన ప్రధాన అనుచరుడైన వర్షం శ్రీనివాస్ అలియాస్ పాశం శీనుపై 200 కేసులు నా మోడీ ఉన్నట్టు అప్పట్లో విచారణ అధికారులు తెలిపారు. అంతేగాక ప్రతి ప్రాంతంలో కలిగి ఉన్న అతని అనుచరులపై పలు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో ఇంకా కోట్ల చుట్టూ వారు తిరుగుతూనే ఉన్నారు. వారిపై బలవంతపు డబ్బు వసూలు, హత్యలు, బినామీ లావాదేవీలు తదితర కేసులలో ఇరుక్కుపోవడంతో అతనితో సంబంధాలు ఉన్నవారు డబ్బు సంపాదించుకొని కేసుల చుట్టూ తిరుగుతుండగా, మరికొందరు ఏమి సంపాదించుకోలేక, ఇతరేతర పనులు చేసుకుంటూ బ్రతుకు జీవుడా అంటూ బతుకుతున్నారు. కాగా 1993 నుండి 2016 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, చత్తీస్గడ్ రాష్ట్రాలలో నెలకొల్పిన నేర సామ్రాజ్యం 2016లో అంతరించిపోయింది. ముందస్తుగా అతని ప్రధాన అనుచరులలో ఒకరిని అంతమోదించగా మిగిలిన ఇరువురు పోలీస్ కోవర్టులుగా మారటం అనంతరం ఎన్నో సంవత్సరాల పాటు నేర సామ్రాజ్యాన్ని ఏలిన నయం విపత్కర పరిస్థితిలో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందటంతో అతని అనుచరగణం కాకా వికలమైంది.

మిగతా 8లో..

## అప్రమత్తంగా ఉండండి..

నిఘా సంస్థల హెచ్చరిక



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఉగ్రవాదలు దాడులు చేసే అవకాశం ఉందని నిఘా సంస్థలు అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేశాయి. 26/11 ఉగ్రదాడుల కీలక సూత్రధారి తహవూర్ రాణా భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు రావడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా సముద్రతీరం ఉన్న నగరాలు మరింత జాగ్రత్తగా ఉండాలని.. నిఘా సంస్థలు పేర్కొన్నాయి. సముద్ర మార్గంలోనే ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించి 26/11 ఉగ్రదాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులు డ్రోన్లు, ఐఇడిలతో దాడులు చేసే అవకాశం ఉందని, ప్రత్యేకించి సముద్ర తీరం కలిగిన నగరాలు ఎక్కువ నిఘా పెంచాలని సూచించింది.

## యూపీఐ సేవల్లో మళ్లీ అంతరాయం..

సోషల్ మీడియా ద్వారా అసహనం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌సేవల్లో మరోసారి అంతరాయం ఏర్పడింది. యూపీఐ సర్వర్ డౌన్ కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూపీఐ ద్వారా జరిగే ఆన్‌లైన్ సేవలు దాదాపు గంట నుంచి నిలిచిపోయాయి. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఇవాళ ఉదయం 11:26 గంటల ప్రాంతంలో యూపీఐ సేవల్లో సమస్య తలెత్తింది. 11:45 గంటల సమయానికి అది మరింత తీవ్రమైంది. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి సేవలు పనిచేయడం లేదు. ఈ సమస్యపై వినియోగదారులు సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. నెట్‌వర్క్ స్లో అని, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం కూడా సాధ్యం కావట్లేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ చెల్లింపుల్లో సమస్యల గురించి 222 కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. దీంతో యూపీఐపై ఆధారపడిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశంపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంకా స్పందించలేదు. కాగా, మూడు వారాల్లో ఇలా యూపీఐలో సమస్యలు తలెత్తడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

## రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతికి గడువు



**న్యూఢిల్లీ:** రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట గడువును నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మ క తీర్పు వెలువరించింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి 2020 నుం చి పెండింగ్‌లో ఉంచడం, మూడేళ్ల తరువాత 2023లో రాష్ట్రపతి పరిశీలనకు పంపడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కో ర్టు నాలుగు రోజుల క్రితం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

మిగతా 8లో..

## మేమంతా ఒక్కటే.. విబేధాలు లేవు: బండి సంజయ్



హైదరాబాద్: గత కొంతకాలంగా ఎమ్మెల్యే రాజాసింగ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య విబేధాలు ఉన్నాయంటూ పుకార్లు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పుకార్లకు బండి చెక్ పెట్టారు. రాజాసింగ్‌తో తనకు ఎలాంటి విబేధాలు లేవని బండి స్పష్టం చేశారు. హిందుసమాజ సంఘటితం కోసం పోరాడే నేత రాజాసింగ్ అంటూ ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి బండి ఆకాశ్‌పురిలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తామంతా ఒక్కటే అని.. తమ మధ్య విబేధాలు లేవని పేర్కొన్నారు. హెచ్‌సియు భూముల బ్రోకర్ ఎవరో కెటిఆర్ బయటపెట్టాలని అన్నారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే దమ్ము కెటిఆర్‌కు లేదా అని ప్రశ్నించారు.

## ఈవీఎంల హ్యాకింగ్ సాధ్యమే!

- అమెరికా మళ్లీ పేపర్ బ్యాలట్‌కు మళ్లాలి
- ఆ దేశ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసీ గబ్బర్డ్ వ్యాఖ్యలు
- మన ఈవీఎంలు సురక్షితం: ఈసీ



**వాషింగ్టన్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను(ఈవీఎం) హ్యాకింగ్ చేయడం చాలా సులభమని, మళ్లీ ఎన్నికల్లో బ్యాలట్ పత్రాలను ఉపయోగించడంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బర్డ్ పిలుపునిచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న క్యాబినెట్ సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల భద్రతా లోపాలను ఆమె ఆధారాలతో సహా ఈ సమావేశంలో నిరూపించారు. 2020 అధ్యక్ష ఎన్నికల సందర్భంగా అప్పటి సైబర్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్ క్రెమ్స్ చర్యలపై దర్యాప్తు చేపట్టాలని న్యాయ శాఖను(డీఓజే) ఆదేశిస్తూ పాలనాపరమైన ఉత్తర్వులపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేసిన మరుసటి రోజే ఈ సంచలన వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం. చాలా కాలంగా ఈవీఎంలు హ్యాకర్లకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తమ వద్ద ఆధారాలు ఉన్నాయని తులసీ గబ్బర్డ్ వెల్లడించారు. పోలైన ఓట్ల ఫలితాలను మార్చడం హ్యాకర్లకు చాలా సులభమని ఆమె అన్నారు. స్పేస్ ఎక్స్ సీఈఓ మస్క్ నిరుడు ఈవీఎంల విశ్వసనీయతపై సందేహం వ్యక్తం చేశారు. ఈవీఎంలను నిర్మూలించాలని కోరారు.

### మన ఈవీఎంలు సురక్షితం: ఈసీ

భారత్‌లో ఉపయోగించే ఈవీఎంలను హ్యాకింగ్ చేయడం సాధ్యమేనంటూ వస్తున్న ఆరోపణలను కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు శుక్రవారం తోసిపుచ్చాయి. మన దేశ ఎన్నికల్లో ఉపయోగించే ఈవీఎంలు సాధారణ కాలిక్యులేటర్ తరహాలో పనిచేస్తాయని, ఈవీఎంలను ఇంటర్నెట్ లేదా ఇన్ఫ్రారెడ్‌కు అనుసంధానించడం లేదని ఈసీ అధికారులు వివరించారు.

## పైలెట్‌గా 3 మండలాల్లో భూ భారతి

- పైలట్ ప్రాజెక్టుగా రేపు ప్రారంభం
- సంబంధిత జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
- ప్రజల సందేహాలు నివృత్తి చేయాలి
- వారి సూచనల మేరకు భూభారతి
- పోర్టల్‌ను బలోపేతం చేయాలి
- రైతులకు, ప్రజలకు సులభంగా
- అర్థమయ్యేలా పోర్టల్ ఉండాలి
- వేగంగా అది అందుబాటులోకి రావాలి
- భూభారతి సమీక్షా సమావేశంలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగం గా అందుబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సిఎం శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా పలు అంశాలను అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలె ట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజల కు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సిఎం సూచించా రు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వ హించాలని ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యే లా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని స్పష్టం చేశారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహా లు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. వెబ్‌సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సిఎం ఆదేశించారు. సమీక్షలో పొంగులేటి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య
# గుండెపోటుతో కన్నుమూత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి భారీగా తరలి వస్తున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు.

TIMES OF VARTHA (13-04-2025)MADK_times of varha main (13-2).qxd 4/13/2025 6:46 AM Page 2



## ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

### సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు నూతనకల్ మండలంలోని మాన్సింగ్ తండ గ్రామపంచాయతీలో నిర్వహించిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కవద్దు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని మాట్లాడినారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా ప్రభుత్వ సంక్షేమ పథకాల పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో,సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి..అలంకరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నేరడ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇంగువ గిరిశర్మ చే స్వామివారికి పట్టు వస్త్రాలు పూలతో అలంకరణ చేసి అభిషేకం చేయడం జరిగినది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన భాష్యం బాబు - వెంకట్రావమ్మ దంపతుల కుమారుడు భాష్యం గోపి - గీతాంజలి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోచింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి గోవిందరావు, తోటకూరి నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, కాంగ్రెస్ నాయకులు మండేపూడి కిషన్ రావు, తాళ్లూరి రమేష్,తోటకూరి హరీష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ,గ్రామ పెద్దలు కాశీమల లక్ష్మణ్, వజ్రాల రామ్మూర్తి, చిర్ర వెంకయ్య, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేర్పుల అనిల్ కుమార్, కొత్తపెల్లి నరసయ్య, కాశీమల శ్రావణ్, విజయ్, గోపి, అశోక్,తదితరులు పాలుగోన్నారు.

## చిన్నమండవలో శిలువ మార్గం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్నమండవలో బహిరంగ శిలువ మార్గం జరిగింది. పురవీదుల్లో శిలువ మోస్తూ భక్తి శద్దలతో ఆ దేవాధి దేవుని శ్రమలు అనుభవ ఇస్తు ఉపవాసం చేస్తు ఆరాధనలో ఏకిభవిస్తు విశ్రాంతి పీఠధిపథులు మై పన్ పాల్ తండ్రి గారు ప్రజలను గురించి మంచి మేసెజ్ ఇచ్చారు . వత్సవాయి విచారణ గురువులు జోజి బా బు , నాగులవంచ విచారణ లూర్ధు ఫాధర్ పంతులు బాబురావు హరీష్ సంఘస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : బందెల నాగార్జున



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం ప్రజా ప్రభుత్వంలో 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు అందజేస్తుంది. అని చింతకాని మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు చింతకాని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. శనివారం,ఆదివారం, సోమవారం సెలవు దినములు అయినప్పటికీ 14 వ తారీకు చివరి డేట్ కావున ఎంపీడీవో కార్యాలయం ఉన్నారు . కావున ఆన్లైన్ చేసుకున్న వారు మీ అప్లికేషన్స్ ను సమర్పించగలరు.

## టీడబ్ల్యూజెఎఫ్ మండల అధ్యక్షుడిగా వెలుగు సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన అధ్యక్షులుగా ఎన్నుకో వడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా వెలుగు సైదులు, గౌరవ అధ్యక్షులు ఓరుగంటి సుభాష్, శశిధర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోతరాజు వెంకన్న, షేక్ జానీ, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా బండి కిరణ్, సహాయ కార్యదర్శిగా అక్కినపల్లి రాములు, ఎనుగందులు అశోక్, సహాయ కార్యదర్శిగా యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా గుండ గాని జమున, క్రాంతి కుమార్, వంగాల ఎంకన్న, అబ్బ గాని వేణు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేలుగు సైదులుమాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం చేస్తున్నసంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా అక్రమ మట్టి దందా

- యదేచ్ఛగా మట్టి తవ్వకాలు
- పట్టించుకోని స్థానిక అధికారులు
- సెలవు రోజుల్లో రెచ్చిపోతున్న మట్టి, ఇసుక మాఫియా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:- మండలంలో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పంట భూములను చదును చేస్తున్నామని కొందరు దర్జాగా మట్టి దందాను కొనసాగిస్తున్నారు. మండలానికి చెందిన మట్టి మాఫియా ఈ అక్రమ తవ్వకాలు జోరుగా చేపడుతున్నారు. పంట భూముల్లో చదును చేస్తున్నామని చెప్పి కొందరు గుట్టుగా మట్టి దందా సాగిస్తున్నారు. భూమిని విచ్చలవిడిగా యంత్రాలతో తోడేస్తున్నారు. రైతుల మాటున అనుమతులతో మట్టిని తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని, రోజుల తరబడి వందల కొద్దీ ట్రిప్పులు అవసరమైన వారికి రవాణా చేస్తూ, నగదుగా మార్చుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. రైతులకు సాగు యోగ్యం కోసం ఇచ్చిన సడలింపును ఆసరా చేసుకొని, అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించి, లక్షలు గడిస్తున్నారు. ఆపాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మండల పరిధిలోని పొన్నారం గ్రామ శివారుల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. పట్టా భూమి పేరుతో ఏకంగా చెరువు కట్టనే తొలగించి ఇదేచ్ఛగా మట్టి మాఫియాను కొనసాగిస్తున్నారు. ఇదేమిటి అని అడిగిన వారిపై దౌర్జన్యానికి సైతం పాల్పడుతున్నారు. చెరువు కట్ట నుండి సుమారు 5 మీటర్ల వరకు కట్ట మట్టిని తొలగించవద్దని ఉన్న నిబంధనలను సైతం బేఖాతరు చేస్తూ, భూమి యజమాని అనుమతి ఇచ్చాడనే పేరుతో చెరువు కట్టకు బీటలు పడేలా మట్టిని తరలిస్తున్నారు. రానున్న వర్షాకాలంలో చెరువు కట్ట బలహీనపడి, గండి పడితే ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. మట్టి అవసరం ఉన్న వారందరికీ నల్ల రేగడి మట్టికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు మట్టిని తరలించి, లక్షలు గడిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్త, భూమాతకు క్షోభను మిగిలిస్తున్నారు. పట్టించు కోవలసిన స్థానిక రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నుండే యదేచ్ఛగా భారీ మొత్తంలో మట్టిని తరలిస్తున్న సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా సంప్రదించాలని ప్రయత్నించగా, ఎన్నిసార్లు ఫోన్ చేసిన సదురు పంచాయతీ కార్యదర్శి స్పందించలేదు. పల్లెకు గుండెకాయ వంటి చెరువు ను కాపాడవలసిన ప్రభుత్వ అధికారై ఉండి గత కొద్ది రోజులు





గా పంచాయతీ కార్యాలయం ముందు నుండే అక్రమ మట్టి రవాణా జరుగుతున్న పై అధికార దృష్టికి తీసుకు వెళ్ల కుండా "మామూళ్లు"గా మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు గ్రామంలో గుప్పుమంటు న్నాయి. ఈ అక్రమ తవ్వకాలపై పలువురు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు సమాచారమిచ్చిన స్థానిక కిందిస్థాయి సిబ్బంది సహకారంతో కొద్దిసేపు పనులు నిలిపివేసి, మరల యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పై అధికారులను సైతం మభ్య పెట్టెలా కిందిస్థాయి సిబ్బంది వ్యవహరించే తీరుతో ప్రభుత్వ యంత్రాంగంపై గ్రామస్తుల్లో ఉన్న నమ్మకం సడలంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం పట్ల అక్రమ మట్టి రవాణా చేస్తున్న వారు సైతం అలుసుగా తీసుకొని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కించపరిచేలా మాట్లాడడం కొసమెరుపు. కొన్ని సందర్భాల్లో కొంతమంది అధికారులు భూమి చదును చేస్తున్నారని, వారి పట్టా భూమిలో వారు తవ్వుకుంటున్నారు, మీకెందుకని చెప్పి, తప్పించుకోవడం పరిపాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులకు అన్ని తెలిసిన పట్టించు కోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు తెలిపారు. భూమి చదును కోసం మట్టిని అమ్ముకోవడం, వెంచర్లకు,ఫాంహౌస్‌లకు మట్టిని తరలించడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు.

### సెలవు రోజుల్లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా...

నిబంధనల ప్రకారం రైతులు తమ భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు ఎత్తయిన గుట్టలు, కొండలు, ఎగుడు, దిగుడు నేలలను సమం చేసుకునేందుకు గనుల శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తవ్వకం సైతం నిబంధనల మేరకు నిర్ణీత లోతు మాత్రమే తవ్వాలి, భారీ కందకాలు తవ్వరాదు. కానీ ఇవేమీ మట్టిని అక్రమంగా తరలించేవారు పాటించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలకు రెండో శనివారం, ఆదివారం, రెండు రోజులు సెలవు దినం కావడంతో పాటు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మూడు రోజులు వరుసగా సెలవు లభించడంతో అదును చూసి మట్టి మాఫియా సెలవు రోజుల్లోనే రెచ్చిపోతున్నారు. సెలవు రోజు కావడం అధికార యంత్రాంగం ఉండకపోవడంతో వారికి వరంగా మారుతోంది. నేరుగా పట్టపగలే మట్టి తవ్వకాలను చేపడుతున్నారు. సెలవు రోజైతే ఎవరూ ఉండరని, అందుకే అదేరోజు మట్టి తవ్వకాలు జరపాలని సంబందిత కొంతమంది అధికారులు చెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దాదాపు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలోని పొన్నారం, గుడిపల్లి, ఆదిల్పేట్ ,సండ్రోన్ పల్లి, అందుగుల పేట, బొక్కలగుట్ట, ఊరు మందమర్రి తదితర చాలా ప్రాంతాలలో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ లో మట్టిని పరిమితికి మించి నింపడంతో రోడ్లు పాడవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఎక్కువ కాలం నిలవాల్సిన రోడ్లు ఇలాంటి పనుల వల్ల త్వరగా పాడవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో వాహనదారులు, పంటల సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం రోడ్ల మరమత్తులు చేయడానికి అధికంగా ప్రజల సొమ్మును ఖర్చు చేయాలసి వస్తుంది.కొందరి అక్రమార్కుల స్వార్థం కోసం ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేయడం మంచిదికాదని, ప్రకృతి పరంగా ఏర్పడిన మట్టిని తవ్వి అమ్మకాలు చేయడంతో పర్యావరణం దారుణంగా దెబ్బతిం టుందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా అటూ ఇసుక, ఇటూ మట్టి తవ్వకాలపై ఉన్నతాధికారులు స్పందించి, రెచ్చిపోతున్న ఇసుక,మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపి, పర్యావరణాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## భవిష్యత్తు లక్ష్యాలను బాల్యంలోనే నిర్దేశించుకోవాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను బాల్యంలోనే నిర్దేశించుకోవాలని ప్రముఖ శాస్త్రవేత్త, లక్షెట్టిపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ ముంజం శంకర్ రావు సూచించారు. జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం పీఎంశ్రీ పథకంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో పలు అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ రావు మాట్లాడుతూ, ముందుగా తాను చదువుకున్న ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గురించి, తనకు విద్యాబోధన చేసిన గురువుల గురించి వివరించారు. నిరుపేదరికం నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి ఎదగడానికి, వివిధ సందర్భాల్లో ఎన్నో అవార్డులు, రివార్డులు పొందడానికి తన పాఠశాల విద్య ఎంతగానో దోహదపడ్డాయని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకుని, వాటిని సాధించడానికి, అవసరమైతే రోజుకు 18 గంటలు శ్రమించాలన్నారు. భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి అనేక రకాల కోర్సులు వివిధ యూనివర్సిటీలలో అందుబాటులో ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి విద్యార్థుల బాధ్యత అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ కెరీర్ గైడ్స్ గురించిన అనేక అంశాలను, వివిధ కోర్సులను ఏ విధంగా చదువుకోవాల్సి ఉంటుందనే అంశాలను సవివరంగా వివరించారు. అనంతరం గంటన్నర పాటు విద్యార్థినీలతో ముఖాముఖి నిర్వహించి, విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, ఉపాధ్యాయినులు హెచ్ శ్రీలత, ఇతర ఉపాధ్యాయినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రంలో బిజెపి రాజ్యాంగాన్ని కాలరాస్తుంది.. .

- మనువాదుల నుండి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి
- జై బాపు, జై భీమ, జై సవిధాన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేంద్రంలో బీజేపీ రాజ్యాంగాన్ని కాలరాస్తుందని మనువాదాన్ని పెంపొంది స్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పూవ్వాళ దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వరరావుల్లు అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాగులవంచ వివిసి ఫంక్షన్ హాల్ లో జై బాపు, జై భీమ్, జై సవిధాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ మతతత్వం మనువాద నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని,గాంధేయ మార్గంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' పేరుతో గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాగులవంచ ఫంక్షన్ హాల్ నందు చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం వలన బిజెపి ఆడుతున్న సవితి ప్రేమను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలియజేసిన వాళ్ళం అవుతాం అన్నారు బీజేపీ అరికట్టేందుకు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,మండల కాంగ్రెస్ నాయకులు పోరపాటి కిషోర్ కన్నెబోయిన గోపి,కొప్పుల గోవిందరావు, నాగార్జున బీసీ సెల్ మండల అధ్యక్షుడు షర్టు వెంకటేశ్వర్లు ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ పాషా, మహిళా సంఘం అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి జడ్పిటిసి సభ్యురాలు కూరపాటి తెరిసా, కాంద్ర పిచ్చయ్య, బొర్రా ప్రసాద్, ఎస్సీ సెల్ మండల నాయకులు తడికి మల్ల రమేష్, చాట్ల చంద్రం ,వంగూరి రమేష్ , గాంధీనగర్ ఎంపీటీసీ ఓరుసు వీరభద్రం, యువజన కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, వేల్పుల అనిల్ కుమార్,పరస గాని సతీష్, కాకర్ల నాగరాజు ,కాసాని బాల కుమార్ గౌడ్ ,బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల రామారావు ,గార్లపాటి కాంతారావు ,ఆలస్యం బసవయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రయోగ దీపిక రచన వర్క్ షాప్ లో టీచర్ మధుకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రయోగ దీపికల కార్యశాలలో జిల్లా నుంచి దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు చల్లా ముద్దుకృష్ణ పాల్గొన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే భౌతిక, రసాయన శాస్త్రాల ప్రయోగ దీపికలు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం అందజేస్తున్నది. ఈ ప్రయోగ దీపికలో విద్యార్థులు ఆయా తరగతుల ప్రయోగాలు, అవి చేసే విధానం, ప్రయోగానికి అవసరమైన పరికరాలు స్పష్టంగా వివరించబడి ఉంటుంది. ప్రయోగ దీపికల తయారీకి గతనెల జరిగిన ఒకరోజు కార్యశాలలో ప్రయోగ దీపిక రచనలో పాటించాల్సిన నియమాలు గురించి అధికారులు మార్గదర్శనం చేశారు. రెండు రోజుల కర్యశాలలో పూర్తి కాబడిన ప్రయోగశాల కృత్యాలను ఎడిటింగ్ చేసి తరువాతి ప్రక్రియకి పంపించారు. ఈ కార్యశాల రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న ఉపాధ్యాయులలో జిల్లా నుంచి పాల్గొన్న ఏకైక ఉపాధ్యాయుడు ముద్దుకృష్ణ కావడం గమనార్హం.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త , మందమర్రి :-



పట్టణంలోని దీపక్ నగర్ ప్రాంతంలోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఉత్తర్వుల మేరకు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డిల ఆదేశాలతో పట్టుకున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని దీపక్ నగర్ చెందిన మైనర్ యువకుడు (16 సంవత్సరాల 8 నెలలు) తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి, ఆ ఇంటిని తనిఖీ చేయగా, ఇంటి వెనకాల 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని తెలిపారు. వెంటనే ఆ మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని, ఆ బాలుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, పెంచుతున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ, వారి కదలికలను, చెడు అలవాట్లు గుర్తించాలని కోరారు. గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమాచార సేకరణలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ అభినందించి, రివార్డు అందజేశారు.

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని చావిడి వద్ద గల అతిపురాతనమైన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉదయ్ శర్మ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ సీఐ వెంకటనారాయణ పూజకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ,ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్,కోశాధికారి గమర పేట శ్రీను,కార్యదర్శులు సంగ్రామ్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ మిలటరీ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

### అభినందించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ పాఠశాలలకు పట్టణంలోని లతా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల్లోని నస్పూర్ లో గల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సైనిక్ పాఠశాలకు ఎన్నికైన విద్యార్థులను, పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపాల్ లతాశ్రీ లకు జ్ఞాపికలు అందించి, ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రీయ మిలటరీ పాఠశాలలు కేవలం హిమాచల్ ప్రదేశ్ లో చైల్, కర్ణాటకలో బెంగుళూరు, బెల్గాం, రాజస్థాన్ లోని దోల్పూర్, అజ్మీర్ తదితర ఐదు ప్రదేశాలలో మాత్రమే ఉన్నాయన్నారు. ప్రఖ్యాత ఈ పాఠశాలలో పట్టణంలోని లత ఇనిస్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాల విద్యార్థులు సాధారణ పౌరుల పిల్లలకు కేటాయించిన 30 శాతం సివిలియన్ విభాగంలో గుర్రం ఆకాశ్ పటేల్, బానోతు రితిక రాజ్ లు ఎంపిక కావడం విశేషమని తెలిపారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ పాఠశాలలో అర్హత సాధించడానికి చదువులో నిరంతరం కష్టపడి, జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా మారుమ్రోగేలా చేశారని అభినందించారు.

## మున్నూరు కాపు ప్రతినిధుల సభను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మున్నూరు కాపు మహా గర్జన కు పునాది వేయడానికి ఆదివారం హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించు మున్నూరు కాపు ల ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని మున్నూరు కాపు సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి గుర్రపు సతీష్ పటేల్ శనివారం ప్రకటనలో కోరారు. మున్నూరు కాపుల గౌరవం, సత్తా చాటే గర్జనకు అందరం ఒకే వేదికపై కలుసుకోబోత ున్నామని తెలిపారు. ఈ సదస్సులో వార్డు సభ్యుల నుంచి ఎంపీ స్థాయి వరకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, సినీ, సాంస్కృతిక కళా ప్రముఖులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మున్నూరు కాపు ముఖ్య సలహాదారులు, జిల్లా అధ్యక్షులు, రచయితలు, మేధావులు హాజరవుతున్నారని తెలిపారు. మున్నూరు కాపు కుల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈప్రతినిధుల సభలో గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించనున్నారని తెలిపారు.

## అంబేద్కర్ జయంతి లోగా విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటు పనులను ఆదివారం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో కొనసాగుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి, ఏప్రిల్ 14న ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల సంబంధిత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మహిళా కార్మికుల సమస్యల పరిష్కరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాందేడ్ వాడలో గల సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్ల విస్తృత సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారన్నారు. సమ్మె సందర్భంగా హైదరాబాద్ లోని కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించామని, ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారన్నారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారన్నారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారని తెలిపారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని, 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారన్నారు. పై హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారని, స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదన్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు, నిరంతరం ఆందోళనా, పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళన చెందుతున్నారన్నారు. ఆశ వర్కర్లు ఫిక్స్ రూ.18 వేలు వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, టార్గెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక సుకన్య శోభ, నర్సా, రేణుక, రాధా, శైలజ, గంగామణి, విజయ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

### బిజెపి జిల్లా నాయకుడు రఘునాథ్ వెరబెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన జిల్లాలోని నస్పూర్ పట్టణంలోని సీతారాంపల్లి లో నిర్వహించిన బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ,అనంతరం స్థానిక రేషన్ షాపులను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారాంపల్లిలో ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో వేలకోట్ల రూపాయలు ఆదాయం ఉన్నప్పటి ఈ ప్రాంతం అభివృద్ధి మాత్రం చెందడం లేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల పింఛన్ల పెంపు, మహిళకు 2,500 రూపాయలు, విద్యార్థినీలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి, పేద ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వెంటనే నస్పూర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల అశోక్ వర్ధన్, జీవి ఆనంద్ కృష్ణ, సత్రం రమేష్, పానుగంటి మధు, మిట్టపల్లి మొగిలి, ఈర్ల సదానందం, కుర్రె చక్రి, పొనవేని సదయ్య, ఆకుల నరేందర్, జాడీ తిరుపతి, మద్ది సుమన్, మాడిశెట్టి మహేష్, కట్కూరి తిరుపతి, దేవేందర్, చల్ల విక్రమ్, రాచకొండ సత్యనారాయణ, గొల్ల మహేందర్ లు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో,మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి(చిన్న జయంతి) వేడుకలు వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణాచైతన్య ఆచార్యులు, బురద గూడెం శివ పంచాయతన ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మల్లోజ్జల శంకర్ శర్మ ల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జయంతి సందర్భంగా పట్టణం,మండలంలోని హనుమాన్ దేవాలయాలలో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ దీక్ష చేస్తున్న భక్తులు మాల విరమణకు కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. సందర్భంగా ఆలయ పూజారి కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, భక్తులందరిపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పదోన్నతి పత్రాలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని సింగరేణి సివిల్ విభాగంలో వాల్ ఆపరేటర్ గా పదోన్నతి పొందిన కార్మికులకు శనివారం పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సివిల్ డివైఎస్ఈ జయప్రకాష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన తర్వాత వెనువెంటనే సివిల్ విభాగంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా 2023వ సంవత్సరంలో రెగ్యులర్ పదోన్నతుల్లో భాగంగా 13 వాల్ ఆపరేటర్లు, 3 పంప్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉండగా, గత ఏడాది యాక్టింగ్ మస్టర్ల కొరతతో 5 వాల్ ఆపరేటర్, ఒక పంప్ ఆపరేటర్ పోస్టులు సెప్టెంబర్ లో భర్తీ చేయగా, ఈ సంవత్సరం మిగిలిన బ్యాక్లాగ్ పదోన్నతులు ఇవ్వాల్సిందిగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా జి దేవేందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము నాయక్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దీని ఫలితంగా నేడు 8 వాల్ ఆపరేటర్, ఒక పంప్ ఆపరేటర్ పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండుసార్లు ఆపరేటర్ పదోన్నతులు ఇప్పించడం జరిగిందని తెలిపారు. సివిల్ విభాగంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేసి, సాధించిన ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కార్మికపక్షపతిగా ఉంటుందని మరోమారు నిరూపించామన్నారు. అదేవిధంగా సివిల్ విభాగం కార్మికులకు ఎన్ - 1, ఎన్ - 2 విధానం నుండి మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించి, కార్మిక వార్డులకు నీటి సరఫరా కొరత లేకుండా చేయాలని ఏరియా యాజమాన్యాన్ని కోరారు. పదోన్నతి పొందిన కార్మికులు సేవా భావంతో పనిచేసి, సివిల్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగం సూపర్వైజర్ జెట్టి రాకేష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, నాయకులు బండి సదానందం, ఎండి సమియుద్దీన్, వీరవేణ రాజయ్య, మోతే నరేష్, సీనియర్ పంప్, వాల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అమెరికాలో గుడ్డు ధర ఏంతంటే..?

అమెరికాలో పలు కారణాలతో ఇప్పుడు కోడి గుడ్డు ధర రేటు పెరిగింది. తెలుగు సంతతితో పాటు అమెరికాలో ఉండే వారందరికీ గుడ్డు ప్రతిరో.జూ నిత్యావసర ఆహార జాబితాలో ఉంటుంది. గుడ్డు తోనే గుడ్ మార్నింగ్లు సాగుతాయి. అయితే ఇటీవలి కాలంలో మరీ విచిత్రంగా ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత గుడ్డు ధరలు దిగిరానంటూ పెరుగుతున్నాయి. విటమిన్స్ , తెలుపు సోన లేని , కేవలం పసుపుపచ్చ గుడ్లు అనేకం మార్కెట్లో కళకళలాడుతూ ఉంటాయి. మార్చి నెల మధ్యలో ఓ సారి గుడ్ల ధరలు అమాంతం పెరిగాయి. ఇప్పుడు కొంత విరామం తరువాత చేసుకోవడానికి ఆమ్లెట్ లేని స్థాయికి ధరలు చేరాయి. ఇప్పుడు ఈ అండాల ధరలు మార్కెట్లో డజన్ పేటికకు 6.23 డాలర్ల స్థాయికి చేరాయి. తాను చెప్పిందే బైబిల్ తన మాట చెల్లనేరాల్సిందే అనే రీతిలో సాగే ట్రంప్ ను ధిక్కరిస్తూ ఇప్పుడు గుడ్లు కోడ్ల మాదిరిగ చెట్టు ఎక్కి దిగిరానంటున్నాయి. బర్డ్ ఫ్లూ సోకని లేదా ఇతరత్రా వైరస్‌లు అంటని శ్రేష్టమైన కోడి గుడ్డును మార్కెట్లో అందిస్తామని ట్రంప్ పదేపదే చెప్పారు. అయితే వీటిని బేఖాతరు చేస్తూ ధరలు పెరుగుతున్నాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
13-04-2025


# గాంధారిలో 20 లక్షలతో చేపల మార్కెట్ నిర్మించాలి

- కబ్జాలకు గురవుతున్న మొకరం చెరువుని కాపాడాలి
- ఎన్‌సిడిసి, స్కీమ్ ని కొనసాగించాలని, 90 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు రుణాలు ఇవ్వాలి
- లె ల్లెల బాలకృష్ణ పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో అనేక సంవత్సరాల నుంచి గుడికుంట చెరువు గట్టున చేపల అమ్ముకుంటున్న మత్స్యకారులకు శాశ్వత ఉపాధి కల్పించడానికి 20 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వం నిధులతో శాశ్వత చేపల మార్కెట్ నిర్మించాలని, మండలంలో కబ్జాలకు గురవుతున్న చెరువులు కుంటలను కాపాడాలని లెల్లెల బాలకృష్ణ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. గాంధారి మండల కేంద్రంలోని చేపల మార్కెట్లో మండల స్థాయి మత్స్యకారులతో స్థానిక ముఖ్య సొసైటీ అధ్యక్షులు బి.మధుసూదన్ అధ్యక్షతన మత్స్యకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన TMKMKS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి గాను జలవనరులలో, చెరువులు కుంటల్లో 100% రాయితీ పై ఉచిత చేప పిల్లల పంపిణికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపు స్పష్టంగా ప్రకటించకపోవడాన్ని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని మాట్లాడారు. గత 10 సం.రాల కాలంలో చేప/రొయ్య పిల్లల పంపిణీలో జరిగిన అవకతల పై న్యాయ విచరణ జరిపించాలని, ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి మత్స్య సొసైటీ చెరువుకుంటల్లో కావాల్సినంత చేప రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడానికి సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని. ఈ ఏడాది బడ్జెట్ ను సవరించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మరియు రాజకీయ బడా బాబుల నుండి చెరువులు కుంటలను కబ్జాలు కాలుష్యం నుంచి రక్షించాలని ఏప్రిల్ మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలు చేపల మార్కెట్లలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు అధ్యయనం చేస్తూ ప్రభుత్వ విధానాలపై విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని మే 15న జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పై ఒత్తిడి తీసుకురావడానికి ఇంద్ర పార్క్ వద్ద మత్స్యకారులతో మహా ధర్నా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అందుకే ఏప్రిల్ 30 వరకు మండల / జిల్లా స్థాయిలో ఆందోళన చేస్తూ సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రా లు ఇవ్వాలని మత్స్యకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గాంధారి మత్స్య సొసైటీ సీనియర్ నాయకులు రఘుపతి దుర్గయ్య, రఘుపతి సంగయ్య, రఘుపతి పెంటయ్య, రఘుపతి రాఘవయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు మోతె సత్యనారాయణ, మోతె నాయకయ్య, రఘుపతి భారతి, మోతే లావణ్య,భాగ్య లక్ష్మి శివరాణి, రత్నవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో బిజెపి గావ్ చలో

## హాజరైన జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బిజెపి పార్టీ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న గావ్ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు గావ్ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి వంజరి వెంకటేష్, నాయకులు దేవరనేని సంజీవరావు, శివకృష్ణ, వంశీ గౌడ్, పెంచాల రంజిత్, సలేంద్ర శ్రీనివాస్, దారవేణి రవికుమార్, కర్రే రాజయ్య, సిద్ధం లచ్చన్న, రాజేష్ నాయక్, బానోతు శ్రీనివాస్, లచ్చన్న, గంజి రాజేష్, జుంబిడి దిలీప్, నామసాని శేఖర్, సిద్ధం శ్రీనివాస్, దుర్గం రాజయ్య, దుర్గం శ్యామ్, ఐదెల మారుతి, కుడిమడుగుల రమేష్ లు పాల్గొన్నారు.

# నేడు పేట్ సంగం కుస్తీ పోటీలు, జాతర

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి



గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలో నేడు కుస్తీ పోటీలు, జాతర ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం కుస్తీ పోటీలు, జాతర మరియు సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు,మల్ల యోధులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని తండాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయాలను అలంకరణ చేశారు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చందన పూజలు అభిషేకాలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలో ఏప్రిల్ 14న నిర్వహించు 134వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు తెలిపారు. శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏరియాలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. అదేవిధంగా స్థానిక సీఈఆర్ క్లబ్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సంఘం సభ్యులకు తెలిపారు. జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ లైసెన్ అధికారి మైత్రేయ బంధు, ఎస్టి లైసన్ అధికారి బాబు, ఏరియా డివైపిఎం ఎండి ఆసిఫ్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాయలింగు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్, హరి రామకృష్ణ, కే తిరుపతి, రవికుమార్, శివ, తిరుపతి, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామం లో శనివారం శ్రీ వీరాంజనేయ శివ పంచాయతన దేవత 43వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజులపాటు పురోహితులు వేదమంత్రలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలు స్వీకరించారు. భక్తులు కళ్యాణన్ని తిలకించి పారవశ్యంలో మునిగి తేలారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం పల్లెకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందిని సన్మానించిన పెట్ సంగెం గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని సర్వపూర్ సెక్షన్ పరిధిలో పేట్ సంగెం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంలో వంగిన స్థంబాలు సరిచేయడం, లూస్ లైన్లు లాగడం, ఇంటర్ పోల్స్ వేయడం, విలేజ్ లో డామేజ్ అండ్ షాట్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా పేట్ సంగేమ్ గ్రామస్తులు హనుమాన్ జయంతి సందర్భంగా విద్యుత్ శాఖవారిని ప్రత్యేకంగా ఆహ్వానించి విద్యుత్ సిబ్బందిని సన్మానం చేయడం జరిగింది. సంగమేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది డీ ఈ. వై. విజయ సారథి, ఏ డీ ఈహొచికోటి మల్లేష్,ఏఈ లక్ష్మయ్య ,లైన్ మెన్ డి. తిరుపతి రెడ్డి,బి. కొండల్ రెడ్డి, జూనియర్ లైన్ మెన్ లు కుమార్, సంతోష్, భూపాల్ రెడ్డి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కత్తూరి శ్రీను, మాణికరావు, బాను గౌడ్, మడి పడిగే రామగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ట్రేడ్ యూనియన్ తరగతులను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కార్మికులను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చైతన్యవంతం చేయాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించు ట్రేడ్ యూనియన్ తరగతు లకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని లక్ష్మీ భవాని గార్డెన్ లో తరగతులు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈతరగతుల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలు, లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులు, ప్రభుత్వ విధానాలపై తరగతుల్లో వివరించడానికి యూనియన్ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ సభ్యుడు మంద నర్సింహారావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రమణ, కార్యదర్శి దుంపల రంజిత్ లు హాజరవుతున్నారన్నారు. ఈ తరగతులకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేసి, కార్మికుల హక్కుల గురించి తెలుసుకోవాలని కోరారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హనుమాన్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం,పాత బాన్సువాడ , దేశాయిపేట గ్రామంలోని హనుమాన్ మందిరాలలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వర్ని మండల పరిధిలోని బెల్యా నాయక్ తండాలో శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ మందిరం 25వ వార్షికోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో శ్రీకృష్ణ మందిరం వార్షికోత్సవములు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రీకృష్ణ మందిరం వార్షికోత్సవాల్లో గాంధారి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తానాజీరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల శ్రీకృష్ణ భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఇబ్రహీంపేటలో గావ్ చలో.. బస్తీ చలో...

## అభియాన్ మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో అభియాన్ మహోత్సవ వేడుకల్లో శనివారం పాల్గొన్న కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజులు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి, మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సబ్సిడీ గురించి,గ్రామస్తులకువివరించా రూ.గ్రామంలోఉన్నటువంటిసమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అట్టి సమస్యలను అధికారుల దృష్టికి కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి నిధులతోనే నేడు గ్రామాలలో అభివృద్ధి అవుతున్నాయని, సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వమే అందిస్తుందని తప్పుడు ప్రచారం చేసుకొని ప్రజలను అభ్యపెడుతున్నారని, సన్న బియ్యం విషయంలో 90% వాటా నరేంద్ర మోడీ ది అని తెలియజేశారు. గ్రామాలకు మంజూరు అవుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వయే నని చెప్పారు. సాహసోపేతమైనటువంటి నిర్ణయాలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చే 370 ఆర్టికల్ రద్దు, వక్స్ బోర్డ్ రద్దు, అయోధ్య రామ మందిరం నిర్మాణం ,ఎన్ ఆర్ సి వంటి విషయాలపై ముందడుగు వేస్తూ భారతదేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారనితెలియజేయడం జరిగింది. గ్రామంలో ఉన్న హనుమాన్ మందిరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం జరిగింది .ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడినటువంటి బిజెపి పార్టీని బ్రిటిష్ వాళ్లతోపోల్చడంసరికాదని వారు సూచించారు. ఇలాంటి అనుచిత వాక్యాలు చేయడం మంచిది కాదు అని, బిజెపిని తెలంగాణ లో అడుగుపెట్టనీయం అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గత నెలలో గెలిచిన ఎమ్మెల్సీ ఎన్నికలే చెంప దెబ్బ అని అన్నారు..రాబోయే రోజులలో తెలంగాణలో ఎగరబోయే జండా భారతీయ జనతా పార్టీ జెండా అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోతులగూడ శ్రీనివాస్ రెడ్డి, దత్తు, హనుమాన్లు,నాగరాజు ,గంగారాం సంజీవ్ ,శ్రీకాంత్ ,గంగాధర్, తదితరులు ,పాల్గొన్నారు.

# బాన్సువాడ లోని సంగమేశ్వర్ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో హనుమాన్ మందిర్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, స్వాములు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు టీచర్ కాలనీవాసులు. జీడిపల్లి యాదగిరి గౌడ్ మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
13-04-2025



# అరవింద్ ధర్మపురి పెద్ద రాబంధు



- నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని, అవినీతి గని
- అబద్ధాలకు అరవింద్ నిలువుటద్దం,
- కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కౌంటర్

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పెద్ద రాబంధు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. అరవింద్ నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని, పెద్ద అవినీతి గని అని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అబద్దాలకు అరవింద్ నిలువెత్తు అద్దమని, బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్ అని, పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లి అని ఆయన అన్నారు. ఎంపీగా నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నయాపైస తెచ్చావా అని నిలదీశారు. పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలని, నేమ్ ప్లేట్ నిజామాబాద్ లో, పసుపు బోర్డు ఆఫీస్ ఢిల్లీలో ఉందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అరవింద్ రైతు ద్రోహి అని, ధర్మపురి కుటుంబమే పెద్ద యమపురి అని ఆయన ఆరోపణలు చేశారు . తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుందని, ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి డబ్బులు దండుకుంటూ సీమాంధ్రుల పంచన చేరి తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోయిన చరిత్ర డీఎస్ కుటుంబానిదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా మారిన అరవింద్ పదేపదే కేసీఆర్ ఫార్మ్ హౌస్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. అరవింద్ కు దుబాయిలో అసాంఘిక కార్యకలాపాలకు నెలవైన ఒక గెస్ట్ హౌస్ ఉన్న విషయాన్ని మర్చి పోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఒక్క రోజయినా బీజేపీ నాయకులు పోరాడారా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయి నీది కాదని గుర్తు చేస్తూ కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం అని, అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, కవిత కాలిగోటికి సరిపోరన్నారు. కేసీఆర్ ను తెలంగాణ తెచ్చిన మనిషి అని కూడా చూడకుండా ఆయన వయసుకు గౌరవం ఇవ్వకుండా బీజేపీ నేతలు అసభ్యంగా మాట్లాడటం తగదన్నారు. గల్లీ లీడర్ల కన్నా అధ్వాన్నంగా తప్పుడు కూతలు కూస్తున్నారన్నారు. ఎంపీ అరవింద్ గడ్డి తింటున్నాడా..? అన్నం తింటున్నాడా..? కేసీఆర్ ఫ్యామిలీపై ఎందుకు విషం కక్కుతున్నావు..?తెలంగాణ తెచ్చినందుకా..?తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ ను తిడుతున్నావా..? కేసీఆర్ మీద భాష ఇలాగే కొనసాగితే నిజామాబాద్ జిల్లా ప్రజలే అరవింద్ నాలుక చీరేస్తారన్నారు. అరవింద్ వి లంగా లఫంగి, బట్టెబాజ్ మాటలు కావా అని, బీజేపీ నేతలు అసభ్య పదజాలంతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. తిట్లతో ప్రజల దృష్టిని మళ్ళించ లేరన్నారు. హెచ్ సీ యూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పల్లకి మోస్తున్న బీజేపీ ఎంపీలు ఒక్కనాడైనా తెలంగాణ కోసం ఢిల్లీలో గళమెత్త లేదన్నారు. రైతు బంధు ఇవ్వనందుకు, రుణమాఫీ పూర్తి చేయనందుకు, హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చినప్పుడు, నీళ్లయ్యకుండా పంటలు ఎండిబెట్టినప్పుడు, యూనివర్సిటీ అటవీ భూములను విధ్వంసం చేసినప్పుడు స్పందించని రాష్ట్ర బీజేపీ నేతలు ప్రజాపాలన పేరుతో జరుగుతున్న ఆటవిక పాలనపైన, ఏ ఒక్క సమస్యపైన నిలదీయకపోగా రేవంత్ రెడ్డికి ఆప్త మిత్రుల్లా వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ ఎంబీ స్వాధీనం చేసుకున్నప్పుడు, బడ్జెట్లో తెలంగాణకు రూపాయి ఇవ్వకుండా మొండి చేయి చూపినప్పుడు ఎనిమిది బీజేపీ ఎంపీలు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ వ్యతిరేకులేనని, ఆ పార్టీలకు తెలంగాణ సోయి లేదని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలపై పోచారంకి వినతి

### ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

టీజీఈ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా శనివారం బాన్సువాడ డివిజన్ కేంద్రంలో, బాన్సువాడ శాసనసభ్యులైనటువంటి పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండం సమర్పించడం జరిగింది. ఉద్యోగుల సమస్యల పై పోచారం శ్రీనివాస్ రెడ్డి కి 5పెండింగ్ 5డీఏలు, పిఆర్సి హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు57సమస్యలను టీజీఇ జేఏసీ చైర్మన్ నరాల వెంకటరెడ్డి వారికి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి తో చర్చించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలనివారికివిన్నవించడం జరిగింది. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని వారినీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తాననీ నా మీద ఉన్న నమ్మకంతో మీ సమస్యలను నా దృష్టికి తీసుకు వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వారుసానుకూలంగా స్పందించారు. టి జి జేఏసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ జనరల్ దేవేందర్,కుశాల్ తో పాటు ఈ కార్యక్రమంలో టీజీజెఏసీ లో ఉన్నటువంటి 27 సంఘాల ప్రతినిధులునరాల వెంకట్ రెడ్డి టీజీ జెఏసి చైర్మన్ డాక్టర్ ఆర్. .దేవేందర్ ,సెక్రటరీ ఎ. కుషాల్ పంపరి ప్రవీణ్, హన్మంత్ రెడ్డి, అయ్యాల సంతోష్,ఎమ్. నాగరాజు, జిచింతల లింగం , ముజీబొద్దీన్,బి. దేవుల బి .పూర్ణ చందర్ తోపాటు టిపిఆర్ఎం ఈఏ ఎండి బషీర్, చక్రధర్, తదితరులు, పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి



### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భవన నిర్మాణ కార్మికులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభ నర్సింగరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల పోరాటం వల్ల భావన నిర్మాణ సంక్షేమ బోర్డు గత యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బోర్డు ద్వారా కోట్లాదిగా ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ప్రజల శ్రమ ద్వారా రాష్ట్ర బిల్డింగ్ సంక్షేమ బోర్డు ఇల్లు నిర్మాణం చేసే గృహ నిర్మాణ కర్తలు ఒక పర్సెంట్ పన్ను కట్టడం ద్వారా వందల కోట్ల రూపాయలు భవన నిర్మాణ బోర్డులో జమ కావడం జరిగిందని, బోర్డులో ఉన్న ప్రతి పైసా భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ప్రభుత్వ పథకాల అమలుకు దొడ్డిదారిన ఆ డబ్బులు వాడుకుంటున్నారని ఆరోపించారు. తద్వారా కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 6,30,000లు, సహజ మరణం పొందిన వారికి మూడు లక్షల 30000లు, ఇతర పెళ్లిలకు, డెలివరీలకు కూడా డబ్బులు పెంచడంతోపాటు 58 సంవత్సరాలు నిండిన ప్రతి సభ్యుడికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజన్న, నాయకులు పి. హనుమాన్లు, గంగాధర్, గంగరాజు, నీలి, శంకర్, మేకల సాయిలు, సురేష్, వెంకటి, లక్ష్మీనారాయణ, ఓం శ్రీనివాస్, నవీన్, పెద్ద నాగిరెడ్డి, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ సెక్రటరీకి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన జోగ్రీగల వినోద్ కుమార్ హైదరాబాదు సెక్రటరేట్లో విధులు నిర్వహిస్తున్నారు. ఎస్.ఓ నుండి అసిస్టెంట్ సెక్రటరీగా పదోన్నతి పొందిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం శ్రీ వీరాంజనేయ 43వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. మొదట ఉపాధ్యాయునిగా పని చేసిన ఆయన అంచె లంచెలుగా ఎదిగి ఎస్.వో నుండి అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నత స్థాయి ఉద్యోగం పొందటం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి డి సి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బోర్లంలో ఘనంగా హనుమాన్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం లో గ్రామ పెద్ద హనుమాన్ వద్ద ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తులు, పుర ప్రముఖులు, రాజకీయనాయకులుపెద్ద ఎత్తున పాల్గొని హనుమాన్ జయంతిని సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన వితరణ చేయడంజరిగింది. గ్రామం లో పెద్ద ఎత్తున శోభయాత్రనిర్వహించడం జరిగింది తర్వాత హనుమాన్ స్వాములు కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్, కాపర్తి శివరాజు సార్ ,సునుగురు సత్యం, కేశెట్టిరాజ సెట్, పుట్టిలక్ష్మణ్, బాపురెడ్డి, సంగం సాయిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కాంటసాయిరెడ్డి, వడ్ల వెంకటేశం, వడ్లలక్ష్మణ్ ,మోహన్ రెడ్డి, చెట్టమైన గంగాధర్, బొంబాయిహనుమాన్లు ,గ్రామ ప్రజలు, తదితరులు ,పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసుర్లబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం రోజున జరిగినవంటి కోత మిషన్ ప్రమాదంలో బారాస పార్టీ కార్యకర్త గంపల శంకర్, కాంశేట్ పల్లి గ్రామానికి చెందిన భారస సీనియర్ కార్యకర్త వెంకట్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలకు పరామర్శించి మనో ధైర్యం ఇచ్చిన బారాస నియోజకవర్గ నాయకులు, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలాఅండగాఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు యం.డి అఫ్రోజ్ టేకుర్ల సాయిలు కురుమ గంగారం కిసారి అంజయ్య , బాన్స్వాడ నాయకులు మోచి గణేష్, శివసూరి, రమేష్ యాదవ్, సంజయ్, నాయకులు, పాల్గొన్నారు .

## ఐదవ తరగతి ప్రవేశానికి ప్రకటించిన గురుకుల ఫలితాల్లో విక్టరీ

### ఒకే స్కూల్ నుండి 15 మంది విద్యార్థులు ఎంపిక


### వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



ప్రాథమిక పాఠశాల వెంపటి నుంచి 15 మంది విద్యార్థులు ఎంపికవ్వడం జరిగింది.. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది... ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరు వెంకట్రామ నరసమ్మ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని,విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువ లతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులు గా నిలవాలని, విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించాలని అన్నారు.. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రం, ఇండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ, శీలోజు రమాదేవి పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణంకి విరాళం



టైమ్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణం కి పెట్రోల్ బంక్ యజమాని విష్ణువర్ధన్ 25 వేల రూపాయలు విరాళం ఇచ్చారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు మార్కండేయుని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## బోర్గాం (పి)లో ఘనంగా కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ నగరంలోని 5వ డివిజన్ పరిదిలో హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా గుత్పె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుస్తీ నిర్వాహకులు మాట్లాడుతూ యువతలోని ప్రతిభ వెలికితీయడం కోసం ఈ కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా నుంచి మాత్రమే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, వివిధ రాష్ట్రాల నుంచి మల్లయోధులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో బంటు పెద్ద సాయన్న, కామర్స్ శేఖర్, బంటు రమేష్, రచ్చ ఆనంద్, బంటు రవి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

TIMES OF VARTHA (13-04-2025)MADK_times of varha main (13-2).qxd 4/13/2025 6:46 AM Page 6



# మాక్లూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో నడి గ్రామంలోగలఆంజనేయ స్వామి ఆలయంలో, నూతనంగా నిర్మించి, విగ్రహరప్రతిష్టపించిన, వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతిని . ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రధాన పండితులు నర్సింల శాస్త్రి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మాక్లూర్ గ్రామ వీడిసి సభ్యులు, వీరాంజనేయ కమిటి సభ్యులు పూజకార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి దర్శించికొని ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే బోర్గం గ్రామ రామ్ నగర్ ఆంజనేయ ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు సాగర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయకమిటీలు , విడిసి, భక్తులకు శ్యామియానాలు వేయించి చల్లని మంచి నీటి సౌకర్యం ఏర్పాటు కల్పించారు . భక్తులకు ఆంజనేయ ప్రసాదంగా .అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీడిసి, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి విజయయాత్ర

### ర్యాలీని ప్రారంభించిన ఎంపీ అరవింద్ ధర్మపురి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో హనుమాన్ విజయయాత్ర భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ నీలకంటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి ముఖ్యఅతిథిగా జరై ర్యాలీని ప్రారంభించారు. హనుమాన్ విజయ యాత్ర సందర్భంగా ఇందూరు కాషాయమయమైంది. హనుమాన్ భక్తులు కాషాయ దుస్తులను ధరించి దీక్ష స్వాములు, భక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. శ్రీరాముని, ఆంజనేయస్వామి ప్రతిమలతో రథం వెంట రాగా నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలోని శివాజీ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి శోభాయాత్ర సందర్భంగా స్వయంగా వారు పర్యవేక్షించారు. నగరంలో హనుమాన్ విజయ యాత్ర జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నగరంలో జరిగే హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ సైతం ఏర్పాటు చేశారు. విజయ యాత్ర జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీని, వాహనాలను దారి మళ్లించారు. అదేవిధంగా పలుచోట్ల వ్యాపార సముదాయాలను సైతం మూసి వేయించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1300 మంది పోలీసులతో భారీ బందోబస్తు మధ్య పర్యవేక్షిస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. అయితే ఈ ర్యాలీ ప్రారంభోత్సవం నుంచి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు, నరాల రత్నాకర్, ఇతర నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గుత్ప గ్రామంలో బడిబాట కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల కోసం గుత్ప గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గుత్ప జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దృపతి కుమార్ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్, ప్రైమరీ స్కూల్ సంయుక్తంగా ఈ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే గుత్ప జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో అన్ని మౌలిక వసతి సౌకర్యాలతో పాటు విశాలమైన క్రీడామైదానం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. దీంతో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించిన ఘనత ఈ పాఠశాలకు ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎంపీ అరవింద్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇటీవల నిజామాబాద్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన పి. సాయి చైతన్యను నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ అరవింద్ ధర్మపురి తో పాటు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పాల్గొన్నారు.

## దాతలు కాటిపల్లి సాయి రెడ్డి, ఉత్కం శ్రీనివాస్ గౌడ్ తొర్లికొండ జడ్.పి.హెచ్.ఎస్‌కు రూ.10వేల విలువగల క్రీడా సామాగ్రి అందజేత

# క్రీడల్లో రాణించేందుకు సహకారం అందిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు, పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని గ్రామ కాంగ్రెస్ నాయకులు కాటిపల్లి సాయి రెడ్డి, ఉత్కం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ పాఠశాల విద్యార్థులకు రూ. 10వేల విలువగల క్రీడ సామాగ్రిని మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తొర్లికొండ కాటిపల్లి సాయి రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఉత్కం శ్రీనివాస్ గౌడ్ లు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మూడెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 36 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో, ఐదుగురు జాతీయ క్రీడా పోటీలలో రాణించినందుకు సంతోషిస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించడానికి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుకోవడానికి క్రీడ సామాగ్రి అందజేసిన దాతలు కాటిపల్లి సాయి రెడ్డి, ఉత్కం శ్రీనివాస్ గౌడ్ లను అభినందించారు. గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను విద్యార్థుల సంఖ్యను పెంచుతామన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా దాతలు సాయి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటీలలో రాణించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. మా వంతు సహాయ సహకారంగా ఈ క్రీడా సామాగ్రిని అందజేస్తున్నమని, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ గంగారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల గంగారెడ్డి, రాజేష్ గౌడ్, రాజేష్ ఖన్నా, సన్ యాదవ్ మహేష్, యాదవ్, ఉప్పు ప్రసాద్, రణధీర్ గౌడ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మీనయ్య మరణం ప్రజలకు తీరని లోటు

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గడపురం మీనయ్య మరణం ప్రజలకు తీరని లోటని ఏఐకే ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గడపురం మీనయ్య బోర్గం (పి)లో మరణించారు. శనివారం మీనయ్య అంత్యక్రియలు బోర్గం (పి)లో నిర్వహించారు. ముందుగా మీనయ్య భౌతిక కాయానికి న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బోర్గం (పి) కాలనీలో వందలాది మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఇళ్ల స్థలాల పోరాటంలో తను భాగస్వాముడై ఆ కాలనీలో తను ఒక్కడిగా ఉంటూ అందరికీ ఇండ్లను సాధించిన దాంట్లో ఆయన ఒకరు అన్నారు. చివరి వరకు శ్రమ జీవుల పక్షాన నిలబడిన వ్యక్తి మీనయ్య అని అన్నారు. శ్రమజీవుల కార్మికుడు అందరికీ దూరం అవడం తీరని లోటని, అందరికీ సమాన హక్కులు రావాలనీ తపించిన వ్యక్తి మీనయ్య అని కొనియాడారు. అంతిమ యాత్రలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, న్యూడెమోక్రసీ డివిజన్, నగర కార్యదర్శులు పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, రమేష్, మోపాల్ మండల నాయకులు ఎర్రన్న, చిన్నయ్య, నరసయ్య , మల్లిఖార్జున్, భుజేందర్ , పిఓడబ్ల్యూ నాయకురాలు లక్ష్మి, సిపిఐ నాయకులు కంజర భూమయ్య, రాజేశ్వర్, ఎమ్మార్ పీఎస్ నాయకులు నాగభూషణం, రాజశేఖర్, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ నవీపేట్

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. నవీపేట్ మండలం నాగేపూర్, నిజాంపూర్, నాలేశ్వర్, నవీ పేట్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

## 14న డాక్టర్ విశారదన్ మహారాజ్ మాభూమి లక్ష కిలోమీటర్ల రథయాత్ర

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న డాక్టర్ విశారదన్ మహారాజ్ మాభూమి రథయాత్ర లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేపడుతున్నట్లు నిజామాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ తెలిపారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ నుంచి రథయాత్రను ప్రారంభించి మూడు సంవత్సరాల మూడు నెలల పాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను చుడుతూ హైదరాబాద్ చేరేలా లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి, రాజ్యాధికారం సాధించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. రథయాత్రతో పాటు గ్రామ గ్రామాల్లో గడపగడపకు పదివేల కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహిస్తూ ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకుంటామని వివరించారు. ఈ రథయాత్ర ప్రారంభ సభను నిజామా బాద్ జిల్లా నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాలు, వివిధ పార్టీలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు అందరూ వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టి.ఎస్.సి.సి రాష్ట్ర కార్యదర్శిగా మాణిక్యాల ఏలియా

### మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రం అందజేత

### క్రిస్టియన్ కౌన్సిల్ బలోపేతానికి కృషి చేస్తా... ఏలియా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ కౌన్సిల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన మాణిక్యాల ఏలియా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ కౌన్సిల్ కమిటీలను ఏర్పాటు చేసి కౌన్సిల్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. శనివారం తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ కౌన్సిల్ కమిటీల నియామక ఇన్చార్జిగా ఏలియాను నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వరరావు చేతలమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిటి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోహన్ బాబు ఈ ఉత్తర్వు జారీ చేశారన్నారు. అన్ని జిల్లాల్లో సమర్థవంత కమిటీల ఏర్పాటుకు రాష్ట్రమంతటా పర్యటిస్తానని ఏలియా వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసేందుకు ఏలియాతో పాటు గజ్వేల్ కు చెందిన రూబెన్ ను నియమించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగరంలో తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జెకర్యా ఆనంద్, కార్యదర్శి డేనియల్, జాన్ బనియన్, క్రైస్తవ నాయకులు ఏజీ జోసెఫ్, జానా రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
13-04-2025


# పర్వతగిరి లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరేలా కార్యకర్తలు పని చేయాలి
- జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించిన కార్యకర్తలు

పర్వతగిరి,12ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:





పర్వతగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ... భారత దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి రైతు కోసం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తూ, రైతుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, రైతులకు అవసర మయ్యే ఎరువులను సబ్సిడీ ద్వారా అందిస్తూ, ఎమ్మార్పీ ధరలకే రైతులకు అందిస్తూ రైతు అభివృద్దే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అదేవిధంగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని, నీమ్ కోటెడ్ యూరియాను అందించి రైతులకు కష్టాలు లేకుండా చూస్తుందని, ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించే పథకంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అమలు చేస్తుందని, కులవృత్తి చేసుకునే ప్రతి వాడికి పని కల్పించాలని ఉద్దేశంతో విశ్వకర్మ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేయాలని, గ్రామంలో ప్రజల కష్ట సుఖాలు పాలుపంచుకొని వారి అభివృద్ధి కోసం నిత్యం పాటుపడాలని, ప్రతి గ్రామంలో జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యకర్తలకు ఇచ్చిన సందేశాన్ని కో-కన్వీనర్ గొల్లపల్లి సంతోష్ కుమార్ కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూడికాల శ్రీధర్, పిచ్చిరెడి, జలంధర్, ప్రతాప్ రెడ్డి, వీరస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ సంజీవని హనుమాన్ ఆలయంలో ఘనంగా జన్మోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్ సంజీవని హనుమాన్ ఆలయంలో శ్రీరామ మఠం వంశజులు, సంజీవని హనుమదాశ్రమమం వ్యవస్థాపకులు, చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీదివ్య సంజీవని హనుమాన్ ఆశ్రమంలో శ్రీ రామదాసి సురేష్ అత్మా రామ్ మహారాజ్, జైరాం మహారాజ్ రాజేష్ జోషి, దనుమహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకలు.సింధూర పూజా,శోడశోప చార పూజలతో పాటు.అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈకార్యక్రమంలో గిర్ధవార్ గంగారెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ రజిత యాదవ్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,ఎల్లయ్యయాదవ్,ఆకుల శ్రీనివాస్.మల్లెపూల గంగామణి, నర్సింగ్, మల్లెపూల శ్రీనివాస్.గంగప్రసాద్, నటరాజ్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు**

హనుమకొండ,12ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:




ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న జ్ఞాన యాత్రలో జిల్లా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అంబేద్కర్ అందరి వ్యక్తి, అందరి శక్తి అని, కొందరికే పరిమితం చేయడం సరికాదన్నారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుపుతున్నట్లుగానే అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తూ ఈ ఏడాది కూడా విజ్ఞాన యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. పది విభిన్న మతాలు, 25 వేల కులాలున్న మన భారత దేశంలో కాలమాన పరిస్థితులకు, ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే గొప్పగా రూపొందించారని వారు కొనియాడారు. భారత రాజ్యాంగ విలువలను వివరిస్తూ వరంగల్ ఎంజీఎం సెంటర్ నుండి హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వరకు సాగే ఈ యాత్రలో దళిత, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువతతోపాటు అన్నివర్గాల ప్రజలు పాల్గొని, అంబేద్కర్ మహాశయునికి నివాళులర్పించాలని డీసీసీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మారుపాక ఎల్లయ్య, రైల్వే జేఏసీ అధ్యక్షులు కోండ్ర నర్సింహారావు, మాల మహానాడు జాతీయ నాయకుడు మన్నె బాబురావు, డీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కడారి కుమార్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పనికల శ్రీనివాస్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మణీంద్రనాథ్, మాల మహానాడు నాయకులు కాళేశ్వరపు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతికి గడువు

(మొదటి పేజీ తరువాయి)..

పెండింగ్‌లో పెట్టిన బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవలసిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని స్పష్టం చేసింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ నేపథ్యంలో ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మహదేవన్ నేతృత్వం లోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఏదైనా జాప్యం జరిగితే దానికి కారణాలను ఆయా రాష్ట్రాలకు రాష్ట్రపతి భవన్ వివరించాల్సి ఉంటుందని తెలియజేసింది. నిర్దేశిత గడువు లోగా రాష్ట్రపతి నుంచి సరైన స్పందన లేకుంటే రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది. మాండమస్ రిట్ అంటే సంబంధిత సంస్థ లేదా ప్రభుత్వ అధికారి తన చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించాలని కోర్టు ద్వారా ఆదేశించడం. ఆర్టికల్ 201లో నిర్దేశిత గడువు లోటును సరిచేస్తూ సర్కారియా కమిషన్ (1983), పుంచి కమిషన్ (2007) సిఫార్సులను ఆధారంగా చేసుకుని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి మూడు నెలల గడువు విధించడం గమనార్హం. ఒకవేళ బిల్లు గాని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే ఆర్టికల్143 ప్రకారం సుప్రీం కోర్టుతో రాష్ట్రపతి సంప్రదించవలు జరిపే అవకాశం ఉంటుంది.

# యువిక - 2025 శిక్షణకు విజయ్ విద్యార్థి ఉమైజా ఆఫ్షీన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాదులోని నేషనల్ రిమోట్ సెల్సింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువిక - 2025 శిక్షణకు విజయ్ హై స్కూల్ విద్యార్థి ఉమైజా ఆఫ్షీన్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాం డెంట్ వి. ప్రమాదేవి తెలిపారు. ఇస్రో సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మే 19 నుంచి 30 వరకు ఎన్ ఆర్ ఎస్ సి భవన్ లో ఈ శిక్షణ నిర్వహించనున్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రమే నిర్వహించే ఈ శిబిరంలో ఎనిమిదవ తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కులు, ఆన్లైన్ క్విజ్ ద్వారా పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు. అలాంటి శిబిరానికి తమ పాఠశాల విద్యార్థి ఉమైజా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ అమృత లత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, ప్రిన్సిపల్ విజేత.. విద్యార్థిని ఉమైజాను అభినందించారు.

# ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి భారీ హనుమంతుని విగ్రహంతో విజయయాత్ర ప్రారంభించారు.వీర హనుమాన్ విజయయాత్ర మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు.పాత బస్టాం డ్ లో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ముందుగా మారుతి మందిరంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెహన్ రెడ్డి,శివాలయం,మారుతి మందిరం ఛైర్మెన్ లు గుండేటి శంకర్,హరికాంత్ చారి,మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి ,నాయకులు అంకు దాము,విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ నాయకులు కోటేశ్వరరావు,హరికృష్ణ,నేపాల్ సింగ్ ,హనుమాన్ మాలదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో మహిళల బైక్ ర్యాలీ...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మహిళలు బైక్ ర్యాలీ నిర్వహించారు.శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా హిందు వాహిని ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి పోస్ట్ ఆఫీస్, మారుతి మందిరం వరకు జై శ్రీ రామ్, జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు బైక్ ర్యాలీ చేపట్టారు.

# పోలీసుల అదుపులో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడు షేక్ ఆసిఫ్ అలీ

**వివరాలు వెల్లడించిన సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ఆసిఫ్ అలీ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సౌత్ రూరల్ సర్కిల్ నిజామాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని లతీఫ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ అలీ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు అనే సమాచారం మేరకు సౌత్ రూరల్ సర్కిల్ 6వ టౌన్ ఎస్సై, సిబ్బందితో కలిసి అర్సపల్లి బైపాస్ రోడ్డులోని ఎస్వీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద వెళ్లగా అక్కడ షేక్ అసిఫ్ అలీ ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసు కొని విచారించగా తాను ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడించడానికి నిజామాబాదులో కొంతమంది యువకులకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి వారితో ఆన్లైన్లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించే వాడిని అని ఆసిఫ్ అలీ తెలిపినట్లు చెప్పారు. దీంతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ఆసిఫ్ అలీ ని అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ సురేష్ కుమార్ తెలిపారు.



# కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి శోభయాత్రను పరిశీలించిన సిపి సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాల ద్వారా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శోభయాత్రను పరిశీలించారు. నిజామా బాద్ నగరంలో హనుమాన్ శోభాయాత్ర నీలకంఠేశ్వర్ దేవాలయం నుంచి ఆర్ ఆర్ చౌరస్తా వరకు గల ఏర్పాట్లను నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. ఈ శోభయాత్ర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని, ఎవరు కూడా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రూమర్సులను నమ్మకూడదని, ఈ శోభయాత్ర పూర్తిగా సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో ఏర్పాటు చేసిన దాదాపు 225 సీసీ కెమెరాల ఫుటేజ్ విభాగము ద్వారా హనుమాన్ శోభయాత్రను వీక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు..

**పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జన్మోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాన్కంపేట్, ఠాణాకలాన్,కుర్నాపల్లి, మంగల్ పహాడ్, పోచారం,అంబం, జైతాపూర్, ఏఆర్పీ క్యాంప్, ధర్మారం, వడ్డేపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాల వద్ద భక్తుల తాకిడి కొనసాగింది.పలు ఆలయాల్లో ఆంజనేయ స్వామికి పల పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదం అందజేసి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంతో పాటు కుర్ణపల్లి గ్రామంలో హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.యువకులు కాషాయ జండాలను చేత బట్టుకొని డీజేలతో గ్రామంలోని వీధుల గుండా బయలుదేరి శోభయాత్ర నిర్వహించారు.యాత్ర జరిగే గల్లీలు జై హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి.కాషాయ జెండాలు రెపరెపలాడాయి.ఈ కార్యక్రమాల్లోమాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఆయాగ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

TIMES OF VARTHA (13-04-2025)MADK_times of varha main (13-2).qxd 4/13/2025 6:46 AM Page 8



## నయీం కేసులో ఈడీ దూకుడు..

మొదటి పేజీ తరువాయి)..




అతని మరణానంతరం అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, అతని బెదిరింపులు, లెక్కలేనన్ని సెటిల్మెంట్లు, భూ అక్రమణలు, 40కి పైగా అతని అనుచరులతో చేయించిన హత్యలు, అతని కిరాతక చర్యలు, 1000 ఎకరాలకు పైగా భూముల ఆక్రమణ, 1,67,117 చదరపు అడుగుల ఇళ్ల స్థలాలు, 29 భవనాలు, 2.8 కోట్ల రూపాయల నగదును కనుగొన్నట్లు అప్పట్లో సిట్ అధికారులు పత్రికా ముఖంగా ప్రకటించిన విషయం విధితమే. అయితే గ్యాంగ్ స్టార్ నయీంకు చెందిన అక్రమ ఆస్తులు 2000 వేల కోట్లు ఉన్నట్లుగా సిట్ అధికారులు వెల్లడించిన నేపథ్యంలో ఇన్ కంటాక్స్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ (ఈడి) రంగ ప్రవేశం చేసింది. ఇన్కమ్ టాక్స్ అధికారులు ప్రివెన్షన్ ఆఫ్ బినామీ ప్రాపర్టీస్ ట్రాన్సాక్షన్ యాక్ట్ అప్పట్లో నోటీసులు జారీ చేసింది,వీటి ఆధారంగా ఐ టి జారీ చేసిన నోటీసులు ఆధారంగా హైదరాబాదులోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అధికారులు రంగ ప్రవేశం చేసిన విషయం తెలిసింది. సిట్ గుర్తించిన వాటిల్లో కోట్లాది రూపాయల విలువ చేసే 35 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులను నయీం కుటుంబ సభ్యులు, సన్నిహితులు అక్రమంగా, బలవంతంగా, తుపాకీ గురిపెట్టి, బెదిరించి, డబ్బులు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆస్తులపై అప్పట్లో డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఎల్బీనగర్ లోని ప్రత్యేక కోర్టులో కేసులు నమోదు చేసిన విషయం తెలిసింది. తీగ లాగితే డొంక కదిరిందన్న చందాన, భువనగిరిలో కలిగిఉన్న క్రిస్టియన్ గాస్పల్ మిషనరీ సెక్రెటరీ ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈడి లో కదిలికవచ్చింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ (పి ఎం ఎల్ ఏ)కేసులో ఏ1 నైన్ మృతిచెందగా, ఏ2 హసీనా బేగం, ఏ3 మొహమ్మద్ తహేరా బేగం, ఏ4 సలీమా బేగం, ఏ5 మొహమ్మద్ అబ్దుల్ సలీం, ఏ9, మహమ్మద్ ఆరిఫ్, ఏ10 హీన కౌసర్, ఫరీదా అంజు, కేసు నమోదు చేసింది. అయితే నయీం తల్లి తాహిర బేగం, చెల్లెలు సలీమా బేగం, నయీం భార్య హసీనా బేగం తో పాటు వారి ప్రధాన అనుచరుడు పాశం శీను తో పాటు ఇతర అనుచరగణం ఆస్తులను గుట్టు చప్పుడు కాకుండా ఇతరులకు అమ్ముకుంటున్నట్టు ఈ డి కు ఫిర్యాదులు రావడంతో రూ.11.7 కోట్ల విలువ గలిగిన 35 ప్రాపర్టీస్ లపై ఈడి లో కదలిక వచ్చింది. ఈ డి ప్రత్యేక కోర్టు ద్వారా సమన్లు జారీ అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా తప్పుడు అడ్రస్ చూపెట్టి కోర్టు జారీ చేసిన సమన్లు అమలు కాకుండా దాటవేస్తున్నట్లు ఈ డి గ్రహించింది. అయితే ఈడి మాత్రం గ్యాంగ్ స్టార్ నయీం, అతని కుటుంబ సభ్యులు, ప్రధాన అనుచరులు కలిసి మళ్ళీ ప్రారంభించిన అక్రమాలు, దండాలపై స్పందించి నిందితులకు అరెస్ట్ చేసేందుకు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని ఎల్బీనగర్ లోని మనీల్యాండరింగ్ ప్రత్యేక కోర్టులో నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ డి కోరిన విధంగా నాన్ బెలబుల్ వారెంట్లు జారీ అయితే వారందరూ అరెస్ట్ కావాల్సిందే.. ఊచలు లెక్క పెట్టాల్సిందేనని న్యాయ కోవిదులు భావిస్తున్నారు. టీవల కాలంలో రాచకొండ పోలీస్ కమిషనర్ నాయిం గ్యాంగ్లో పనిచేసిన వారందరూ కేసుల్లో ఉన్న వారందరికీ పిలిపించి వారు చేస్తున్న పనులపై సమగ్ర విచారణ జరిపి హెచ్చరించినట్లు తెలిసింది. అంతేగాక వారు ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. నయీం నేర సామ్రాజ్యంలో అధికార దర్పం చెలాయించి, అతని మరణానంతరం గ్రామాలు పట్టణాలు విడిచి కేసుల్లో ఉన్న వారు తమపై ఉన్న ఎన్బిడబ్ల్యూలను రీ కాల్ చేయించుకుని, వివిధ రాజకీయ పార్టీలలో ఆశ్రయం పొంది, సమాజంలో ఆయా రాజకీయ పార్టీల సభ్యులుగా, నాయకులుగా చలామణి అవుతున్నారు.

## దళారు వ్యవస్థ నిర్మూలనకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయం
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి
- పేదలకు కడుపునిండా భోజనం అందించేందుకే సన్న బియ్యం పథకం
- మహిళా సంఘాలకి బస్సుల నిర్వహణ బాధ్యతలు
- మండలానికి మూడు బస్సుల మంజూరి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ సత్య శారద, డిఆర్డివో కౌసల్యాదేవి ల సహకారం మరువలేనిది
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు





వర్ధన్నపేట,ఏప్రిల్11,టైమ్స్ ఆఫ్ వార్త:

దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా పనిచేస్తున్నారని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద, దమ్మన్నపేట గ్రామాల్లో మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఓ కౌసల్యదేవిలతో కలిసి ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులను వ్యవసాయంలో మరింత ప్రోత్సహించడానికే ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు కలిగిన మెరుగైన ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే వెనువెంటనే జిల్లా కలెక్టర్ సత్య శారద డిఆర్డిఓ కౌసల్యాదేవి స్పందించి రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు కలిగిన పెద్ద ప్యాడి క్లీనర్ లను అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్డిఓ కౌసల్యాదేవి అందించిన సహకారం చేసిన కృషిని మరువలేనిదని ప్రశంసించారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ రుణాలను అందించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా బస్సుల నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే వర్ధన్నపేట మండలానికి కూడా మూడు ఆర్టీసీ బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డి.ఆర్డిఓ కౌసల్యదేవి, ఆర్డిఓ, డిఆర్డిఎ ఏపీడి రేణుకాదేవి అయినవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్, ఇల్లంద మార్కెట్, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్లు కళ్యాణ దేవేందర్, తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, డిపిఎం భవాని, ఏపీఎం వేణు, సీసీలు గోలి కొమురయ్య, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామారావు, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, ఇల్లంద గ్రామైక్య సంఘాల అధ్యక్షులు భాను, నజీమా, సహిదా, స్వప్న, వివోఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి శోభ, రమ, పద్మ, నిర్వాకులు, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వర్ధన్నపేట మండల ప్రతినిధులు

వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సెర్ఫ్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవం శనివారం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఏ పిడి కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇల్లంద తుంగభద్ర వివో, మండల సమైక్య, ఓరుగల్లు మహా సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతిగా అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాలను అందించడమే కాకుండా న్యూ ఎంటర్ప్రైజెస్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లను ఏర్పాటు చేయించుటకు ఆర్థిక తోడ్పాటు అందించారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాల మండల సమైక్యలకు అప్పగించడం పట్ల యావత్ తెలంగాణ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని విధాల ఆదుకొనుటకు సహకరిస్తున్న శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా అధికారులకు ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె తెలిపారు.

### పేదలకు కడుపునిండా భోజనం అందించడానికే సన్న బియ్యం పథకం

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట దమ్మన్నపేట గ్రామంలో సెర్ఫ్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డిఆర్డిఓ డిఆర్డిఓ కౌసల్య దేవి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం తెల్లరేషన్ కార్డ్ దారు మెరుగు రాధిక-రమేష్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, వివిధ విభాగాల మండల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## పంజాబ్‌పై హైదరాబాద్ సూపర్ విక్టరీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఐపిఎల్‌లోని అసలైన మజాను పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు అభిమానులకు అందించాయి. శనివారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్ల మధ్య జరిగిన పోరులో పరుగుల వరద పారింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 245 పరుగుల భారీ స్కోరును సాధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పేలవమైన ఫామ్‌తో సతమతమవుతున్న ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగి పోయాడు. పంజాబ్ బౌలింగ్‌ను ఊచకోత కోసిన అభిషేక్ 55 బంతుల్లోనే 10 భారీ సిక్స్‌లు, మరో 14 ఫోర్లతో 141 పరుగులు చేశాడు. ఈ క్రమంలో మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (66)తో కలిసి తొలి వికెట్‌కు రికార్డు స్థాయిలో 171 పరుగులు జోడించాడు. మిగిలిన లాంఛనాన్ని క్లాసెన్ 21 (నాటౌట్), ఇషాన్ 9 (నాటౌట్) పూర్తి చేశారు.

పరుగుల వరద.. : అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్‌కు ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ కళ్లు చెదిరే శుభారంభాన్ని అందించారు. కిందటి మ్యాచ్‌లో



శతకంతో కదం తొక్కిన ప్రియాంశ్ ఈసారి కూడా దూకుడును ప్రదర్శించాడు. 13 బంతుల్లోనే 4 సిక్స్‌లు, రెండు ఫోర్లతో 36 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 23 బంతుల్లో 7 బౌండరీలు, ఒక సిక్సర్‌తో 42 పరుగులు సాధించాడు. ఇక శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న శ్రేయస్ 36 బంతుల్లోనే ఆరు సిక్సర్లు, 6 ఫోర్లతో 82 పరుగులు చేశాడు. నెహాల్ వధెరా (27) కూడా తనవంతు పాత్ర పోషించాడు. దీంతో పంజాబ్ స్కోరు 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 245 పరుగులకు చేరింది.

## లక్నో సూపర్ విక్టరీ

- టైటాన్స్‌పై 6 వికెట్లతో గెలుపు..
- రాణించిన మార్‌క్రామ్, పూరన్
- గుజరాత్ 180/6, లక్నో 186/4



లక్నో : నికోలస్ పూరన్ (61, 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్స్‌లు) దూకుడు కొనసాగుతుంది. ఐపీఎల్18లో మరో ధనాధన్ అర్ధ సెంచరీ సాధించిన నికోలస్ పూరన్ లక్నో సూపర్ జెయింట్స్‌ను గెలుపు బాటలో నడిపించాడు. ఓపెనర్ ఎడెన్ మార్‌క్రామ్ (58, 31 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో రాణించాడు. రిషబ్ పంత్ (21, 18 బంతుల్లో 4 ఫోర్లు) ఓపెనర్‌గా మెప్పించే ప్రయత్నం చేయగా.. ఆయుశ్ బదాని (28 నాటౌట్, 20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. 181 పరుగుల లక్ష్యాన్ని 18.3 ఓవర్లలోనే పూర్తి చేసిన సూపర్‌జెయింగ్స్ 6 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (56, 37 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), శుభ్‌మన్ గిల్ (60, 38 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో చెలరేగారు. లక్నో బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ (2/34), రవి బిష్ణోరు (2/36) రాణించారు. గుజరాత్ టైటాన్స్‌కు ఐపీఎల్18లో ఆరు మ్యాచుల్లో ఇది రెండో పరాజయం కాగా.. సూపర్‌కింగ్స్‌కు ఆరు మ్యాచుల్లో ఇది నాలుగో విజయం. ఛేదనలో అర్ధ సెంచరీతో పాటు రెండు మెరుపు క్యాచ్‌లు అందుకున్న ఎడెన్ మార్‌క్రామ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

### ఆ ఇద్దరు మెరువగా

పేలవ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రిషబ్ పంత్ (21) ఓపెనర్‌గా కొత్త ప్రయత్నం చేశాడు. మార్‌క్రామ్ (58)తో కలిసి తొలి వికెట్‌కు 65 పరుగులు జోడించిన పంత్ ఛేదనలో గట్టి పునాది వేశాడు. ప్రసిద్‌పై ఓ ఫోర్‌తో దూకుడు పెంచిన పంత్.. మరో షాట్‌కు వెళ్లి వికెట్ కోల్పోయాడు. ఫామ్‌లో ఉన్న నికోలస్ పూరన్ (61)తో జతకలిసిన మార్‌క్రామ్ లక్నోను గెలుపు దిశగా నడిపించాడు. రెండో వికెట్‌కు ఈ జోడీ 58 పరుగులు జోడించింది. మార్‌క్రామ్ అర్ధ సెంచరీతో మెరువగా.. నికోలస్ పూరన్ ఓ ఫోర్, ఆరు సిక్సర్లతో 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.ఈ ఇద్దరు నిష్క్రమించినా ఆయుశ్ బదాని (28 నాటౌట్) లాంఛనం ముగించాడు. 19.3 ఓవర్లలో 186 పరుగులు చేసిన లక్నో చెమట పట్టకుండా మరో విజయం ఖాతాలో వేసుకుంది. ప్రసిద్ కృష్ణ (2/26) రెండు వికెట్లతో రాణించాడు.

### ఓపెనర్లు రాణించినా

తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు సాయి సుదర్శన్ (56), శుభ్‌మన్ గిల్ (60) అదిరే ఆరంభం అందించారు. 12.1 ఓవర్లలో తొలి వికెట్‌కు 120 పరుగులు జోడించారు. ఓపెనర్లు ఇద్దరూ అర్ధ సెంచరీలు బాదటంతో భారీ స్కోరుకు గట్టి పునాది పడింది. కానీ మిడిల్ ఆర్డర్‌లో ఎవరూ రాణించలేదు. జోశ్ బట్లర్ (16), వాషింగ్టన్ సుందర్ (2), నిరాశపరచగా..రూథర్‌ఫోర్డ్ (22), షారుక్ ఖాన్ (11 నాటౌట్) మెరుపులతో టైటాన్స్ 180 ప్లస్ పరుగులు చేసింది. చివరి ఐదు ఓవర్లలో సూపర్‌జెయింట్స్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. లక్నో బౌలర్లలో శార్దుల్ ఠాకూర్, రవి బిష్ణోరు రెండు వికెట్లతో మెరిశారు.

## మహనీయుల ఆశయాల కొనసాగింపు యాత్రే

# మహనీయుల స్ఫూర్తి యాత్ర

వర్ధన్నపేట,12ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

మహనీయుల ఆశయాల కొనసాగింపు యాత్రే మహనీయుల స్ఫూర్తి యాత్ర అని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అధ్యక్షతన మహనీయుల స్ఫూర్తి యాత్రను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజు, సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల బాలరాజు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటినుండి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో, వివిధ గ్రామాలలో ఈ మహనీయుల స్ఫూర్తి యాత్రను మూడు రోజులపాటు నిర్వహిస్తామని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ముగింపు యాత్ర కొనసాగుతూ గ్రామంలోని ప్రజలకు మహనీయుల జీవిత చరిత్ర, వారి ఆశయాలను తెలియజేసే విధంగా ప్రచారం కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా మహనీయులైన బుద్ధుడు, అశోక మహారాజ్, సంతు రవిదాస్, శివాజీ మహారాజ్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సాహు మారాజ్, నారాయణ గురు పేరియర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాపు



జగ్జీవన్ రావ్, మాన్యశ్రీ కాన్సిరాం ల ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామాన పరిచయం చేస్తూ యాత్రను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర బులెట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతాబాబు, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు నందిపాక భాస్కర్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కొండేటి మహేందర్, అయిత ఏకాంతం, గుర్రాల నాగరత్నం, ఎలుమకంటి ఎల్లయ్య, రమేష్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999